# ప్రోటోకాల్‌ను గాలికి వదిలేసిన
# కాంగ్రెస్ సర్కార్

- సర్పంచ్‌కు సమాచారం ఇవ్వకుండానే 'కళ్యాణ లక్ష్మి' పంపిణీనా
- ప్రతిపక్ష సర్పంచ్ అయితే పక్కనబెడతారా..
- కాంగ్రెస్ తీరు మార్చుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తప్పవు
- తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్



**పరిగి, ఆగస్టు 11 (తెలంగాణ డైలీ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోటోకాల్ నియమాలను గాలికి వదిలేస్తూ, స్థానిక ప్రజాప్రతినిధులను తీవ్రంగా అవమానిస్తోందని తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్ ఆరోపించారు. నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం గోపాలపురం గ్రామంలో స్థానిక సర్పంచ్‌కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మంత్రి జూపల్లి కృష్ణారావు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ వ్యవస్థలో గ్రామ సర్పంచ్‌ల పాత్ర అత్యంత కీలకమైందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులు, నాయకులు ప్రోటోకాల్‌ను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. గోపాలపురం గ్రామ సర్పంచ్ సరిత ప్రతిపక్ష పార్టీకి చెందిన మహిళ కావడంతోనే కావాలని ఆమెకు సమాచారం ఇవ్వకుండా పక్కనబెట్టారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో గెలిచిన ప్రజాప్రతినిధులను పార్టీల పేరుతో వర్గీకరిస్తూ, ఒక మహిళా సర్పంచ్‌పై ఇలాంటి వివక్ష చూపడం సిగ్గుచేటని దుయ్యబట్టారు.

**ప్రజాస్వామ్యాన్ని హరిస్తున్న కాంగ్రెస్ వైఖరి**

ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయడం రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని, కానీ నేడు తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో సర్పంచ్‌లకు కనీస గౌరవం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రోటోకాల్‌ను ఉల్లంఘించారని, మహిళా ప్రజాప్రతినిధిని అవమానించడం కాంగ్రెస్ ప్రభుత్వ దిగజారుడు తనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు.

**ప్రజాస్వామ్యాన్ని హరిస్తున్న కాంగ్రెస్ వైఖరి**

ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయడం రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని, కానీ నేడు తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో సర్పంచ్‌లకు కనీస గౌరవం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రోటోకాల్‌ను ఉల్లంఘించారని, మహిళా ప్రజాప్రతినిధిని అవమానించడం కాంగ్రెస్ ప్రభుత్వ దిగజారుడు తనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు.

**భారీ ఆందోళన తప్పదు -- మందుపాల వెంకట్..**

ఒక మహిళా సర్పంచ్‌కు కనీస సమాచారం ఇవ్వకుండా గ్రామానికి వచ్చి చెక్కుల పంపిణీ పేరిట రాజకీయాలు చేయడం ఏ రకమైన పాలన అని మందిపాల్ వెంకట్ ప్రశ్నించారు. అధికారులను సైతం తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ, ప్రోటో కాల్ ఉల్లంఘనలకు ఉసిగొల్పుతున్నారని ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి జూప ల్లి తమ వైఖరిని మార్చుకోకపోతే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. మళ్లీ ఎక్కడైనా ప్రోటోకాల్ పాటించకుండా సర్పం చులను అవమానిస్తే, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పం చులందరినీ ఏకం చేసి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై, మంత్రు ల తీరుపై భారీ ఎత్తున నిరసనలు, ఆందో ళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ ఘటనపై సంబంధిత మంత్రి వెంటనే సర్పం చ్ సరితకు, గ్రామ ప్రజలకు క్షమాపణ చెప్పా లని ఆయన డిమాండ్ చేశారు.

## పరిగిలో శబరిమల మహా పాదయాత్ర
# పోస్టర్ల విడుదల



**పరిగి, ఆగస్టు 11 ( తెలంగాణ డైలి న్యూస్ ):** శ్రీ రుద్ర ఆర్యనధన్ గో సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్యనారాయణ రెడ్డి, శివాగురుస్వామి లాల్‌పహాడ్ పర్యవేక్షణలో శ్రీ వేదగిరి వేదాంజనేయస్వామి (వేదగిరిగుట్ట) నుంచి శబరిమల వరకు చేపట్టే మహా పాదయాత్రకు సంబంధించిన బ్రోచర్, కరపత్రాలను పరిగి పట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరి గూడ మండలం లాల్ పహాడ్ సమీపంలోని వెలసిన శ్రీ వేదగిరి వేదాంజనేయస్వామి ఆలయం నుండి శబరిమల వరకు చేపట్టే ఈ మహా పాదయాత్ర ఎంతో పవిత్రమైనదని పేర్కొన్నారు. భక్తులందరూ ఈ యాత్రలో పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. సమాజ శ్రేయస్సు, గోసేవ లక్ష్యంగా చేపడుతున్న ఈ యాత్రను విజయవంతం చేయాలని అయ్యప్ప భక్తులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పరిగి అయ్యప్ప టెంపుల్ ధర్మకర్త పాలది శ్రీనివాస్ గుప్త, సంపత్, మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశురాం రెడ్డి, ఆనంద్, అశోక్, లచ్చన్న, ప్రభు, డీసీఎంఎస్ సంతోష్, పాటు పరిగి అయ్యప్ప భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి నూతన
# అధ్యక్షుడికి ఘన సన్మానం

- యు రమేష్ కు శుభాకాంక్షలు తెలియజేసిన వెన్న ఈశ్వరప్ప





**వికారాబాద్, ఆగస్టు 11 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** వికారాబాద్ జిల్లా నూతన బిజెపి అధ్యక్షుడిగా నియమితులైన యు. రమేష్ కుమార్‌ను బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వెన్న ఈశ్వరప్ప ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వెన్న ఈశ్వరప్ప నూతన అధ్యక్షుడిని శాలువాతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు, ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి ప్రసంగిస్తూ నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, పోలింగ్ బూత్ స్థాయిలో బిజెపిని అత్యంత శక్తివంతంగా బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు అంతర్గత విభేదాలను పక్కనబెట్టి ఐక్యంగా ముందుకు సాగుతూ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. అలాగే క్షేత్రస్థాయిలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలని, ప్రధాని నరేంద్ర మోదీ నాయత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కరణం ప్రహ్లాద రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, వనపర్తి జిల్లా ఇంచార్జ్ గిర్మని శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, పరిగి అసెంబ్లీ ఇన్చార్జ్ మారుతి కిరణ్ భూనేటి శంకర్ నాయక్, శివరాజుతో పాటు పరిగి, వికారాబాద్, తాండూర్ నియోజకవర్గాల బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై
# సిపిఎం సమరభేరి

- వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో,





**?పరిగి, ఆగస్టు 11 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** వ్యవసాయ కార్మికుల సమస్యలను పూర్తిగా పక్కనపెట్టి, దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పరిగి పట్టణంలోని బస్టాండ్ ముందు వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో 'జైల్ భరో' కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, మరియు రైతు సంఘాల సంయుక్త పిలుపు మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. వెంకటయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఈ. రామకృష్ణ, అంగన్వాడీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే. నర్సమ్మ, ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కే. మంగమ్మ తదితరులు ప్రసంగించారు. దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను నాలుగు లేబర్ కోడ్‌ల పేరుతో కాలరాస్తూ, యాజమాన్యాలకు కొమ్ముకాసేలా చట్టాలను మార్చడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఎనిమిది గంటల పనిదినాల హక్కును, కనీస వేతనాన్ని, ఉద్యోగ భద్రతను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలకు కొండంత అండగా ఉన్న ఉపాధి హామీ పథకానికి నిధులను తగ్గించి వారి పొట్టకొడుతున్నారని, ఏడాది పొడవునా పని లేక వ్యవసాయ కార్మికులు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర కల్పించడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని, ఆదాయం రెట్టింపు చేస్తామన్న హామీ నీటిమూటగా మారిందని విమర్శించారు. అదేవిధంగా అంగన్వాడీ, ఆశా తదితర స్కీమ్ వర్కర్లతో కనీస వేతనం, పెన్షన్, ఉద్యోగ భద్రత లేకుండా వెట్టిచాకిరీ చేయించుకోవడం దారుణమన్నారు. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతూ సామాన్యుడిపై విపరీతమైన భారం పడుతుంటే, మరోవైపు కార్పొరేట్లకు వేల కోట్ల రాయితీలు ఇవ్వడం బీజేపీ ప్రభుత్వ పక్షపాత వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను, సహజ వనరుల దోపిడీని తక్షణమే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులు, రైతులు, ప్రజలందరూ ఐక్యంగా పోరాడితేనే ఈ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడం సాధ్యమవుతుందని, రాబోయే రోజుల్లో ఈ ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఎం.డి. హబీబ్, సత్తయ్య, స్వరూప, విజయ, వరలక్ష్మి, పద్మ, రఘురాం, సత్యయ్యలతో పాటు అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు మరియు ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సేవే లక్ష్యంగా ప్రజల
# ఆశీస్సులతో ముందుకు సాగాలి



- బిజెపి రాష్ట్ర నాయకులు కరణం ప్రహ్లాద్ రావు
- ఘనంగా డాక్టర్ జానకి రామ్, పుట్టినరోజు వేడుకలు

**కుల్కచర్ల, ఆగస్టు 11 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** కరణం ప్రహ్లాద్ రావు, సోమవారం కులకచర్ల మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో దిశా కమిటీ మెంబర్, కులకచర్ల మాజీ సర్పంచ్ డాక్టర్ జానకి రామ్ పుట్టినరోజు సందర్భంగా అలాగే బీజేపీ యువ నాయకులు మిద్దె హన్మంత్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్ష లు తెలియజేస్తూ, వారి భవిష్యత్ ప్రజాసేవ మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ బిజెపి రాష్ట్ర నాయకులు కరణం ప్రహ్లాద్ రావు ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ఇరువురినీ శాలువాలతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ వార్వల్ల అంజిలయ్య, మాజీ సర్పంచ్ సౌమ్య రెడ్డి, జిల్లా నాయకులు గాదె మహిపాల్, శాలువతో సన్మానించడం జరిగింది.

.ప్రజాసేవలో మరిం త ఉన్నత స్థాయికి ఎదిగి, ప్రజలకు మరిన్ని సేవలు అందిం చాలని ఆకాంక్షిస్తూ వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న జిల్లా కార్య ర్శి మ్యకల యాదయ్య, బృంగి హరికృష్ణ, రాఘవేందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సి. హెచ్. బంధ్యయ్య, మండల అధ్యక్షులు బ్యాగరి శ్రీనివాస్, విజయ్ కుమార్ రెడ్డి, తిరంగా యాత్ర కో కన్వీనర్ గడుసు మహిపాల్, ఉప సర్పంచ్ తలారి విజయ్ కుమార్, వార్డు సభ్యులు గొల్ల ఉదయ్, సీనియర్ నాయకులు గాదె రామయ్య, సుంకు మల్లేష్, ఎన్నికల కో కన్వీనర్ మల్లేష్, వీరపూర్ వెంకటయ్య, కేశవులు, ప్రసాద్ రావు, జి. శ్రీనివాస్, చాపల మల్లయ్య, డాక్టర్ శంకర్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్ తీరుపై వికలాంగుల నిరసన

- వికలాంగుల హామీలు అమలు చేయాల్సిందే..
- వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వినూత్న నిరసన
- తాండూర్--వికారాబాద్ రోడ్డుపై బారులు తీరిన వాహనాలు
- అమలు చేయకుంటే ప్రభుత్వంపై దండయాత్ర తప్పదు
- రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ హెచ్చరిక





**వికారాబాద్, ఆగస్టు 11 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాయకులు వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. తాండూర్--వికారాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి, వాహనాల రాకపోకలను అడ్డుకుంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సం ఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు కావస్తున్నా వికలాంగులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకపోవడం విచారకరమన్నారు. ఎన్నికల సమ యంలో వికలాంగుల పింఛన్‌ను రూ.6,0 00కు పెంచుతామని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక రాజకీయ రిజర్వే షన్లు కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిం దని గుర్తుచేశారు. అలాగే ప్రభుత్వ శాఖల్లో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు వికలాం గుల రక్షణ చట్టాలను సమర్థవంతంగా అవ లు చేస్తా మని చెప్పి, ఇప్పుడు ఆ హామీలను విస్మరించిందని ఆరోపించారు. శాంతియుతంగా విజ్ఞప్తులు, నిరసనలు తెలిపినా ప్రభుత్వం స్పం దించక పోవడం వల్లే రోడ్డుపై బైఠాయించాల్సి వచ్చిందని రాజేష్ వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరి ంత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విక లాంగుల హక్కుల సాధన కోసం అవసరమైతే ప్రభుత్వంపై దండయాత్ర చేపడతామని స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లా ఇన్‌చార్జి పోతురా సుధీర్ ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నరసింహులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పసుల చంద్రయ్య, ఉపాధ్యక్షులు ఎం. చుక్కయ్య, మురడి హనుమంత్, పరిగి డివిజన్ నాయకులు లక్ష్మయ్య, బొంపల్లి ఆంజనే యులు, వెంకటేశ్వర్లు, నారాయణ, జంగయ్య, యాదయ్య, జే. రాములు, మహిళా నాయకురాళ్లు లక్ష్మి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు. హామీలు నెరవేరే వరకు తమ పోరాటం ఆగదని నాయకులు స్పష్టం చేశారు.

